నేటి దినపత్రిక

18వ వసంతంలోకి...

# సూర్య

www.suryaa.com

## ఎన్టీఆర్ - కృష్ణా

మంగళవారం 15 అక్టోబర్ 2024 | పేజీలు 8




### సహకరించిన ప్రతిఒక్కరికి

# అభినందనలు

**నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు**

**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో ది.03.10.2024వ తేదీ నుండి ది.12.10.2024వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా జరిగిన దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని దసరా పర్వదినంతో పాటు, మూలా నక్షత్రం, విజయదశమి, రోజుల్లో భక్తుల రద్దీ దృష్ట్యా నగర ప్రజలకు ట్రాఫిక్ క్రమబద్దీకరిస్తూ, ఎక్కడా కూడా దొంగతనాలు జరుగకుండా, మిగతా 2లో...

## మైనింగ్ అక్రమ రవాణాకు..

# అడ్డుకట్ట వేసేదెవ్వరూ?



భారీ వాహనాలు అధిక లోడుతో పాలేరు బ్రిడ్జిపై వెళుతున్న దృశ్యం

**• రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం • ప్రభుత్వానికి భారీ స్థాయిలో నష్టం**

జగ్గయ్యపేట, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ : మండలంలోని బూదవాడ గ్రామ రెవిన్యూ పరిధిలో ఉన్న రామ్ కో మైనింగ్ త్రవ్వకాల నుండి ప్రభుత్వ అనుమతులకు మించి భారీ వాహనాలలో అధిక లోడుతో ధర్మవరప్పాడు తండా రామ్ కో ఫ్యాక్టరీ లోకి అక్రమ రవాణాకు రవాణా శాఖ అధికారులు అడ్డుకట్ట వేసి రోడ్ల ధ్వంసం కాకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సుమారు 50 నుండి 70 వాహనంతో కలిపి 80 నుంచి 100 టన్నుల రవాణా చేయటంతో రోడ్లు ధ్వంసమై ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. అధిక లోడుతో రాత్రి పగలు అనే తేడా లేకుండా నిత్యం అక్రమ సంపాదనకు అలవాటు పడి ఇదే పనిగా రవాణా చేస్తూ ఉంటే మామూళ్ల మత్తులో మైనింగ్ శాఖ,రవాణా శాఖ, ఇరిగేషన్, తదితర శాఖల అధికారులు మునిగి తేలుతున్నారు అని పలువురు ఆరోపిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే అధికారంలో ఉండగా అధికారాన్ని అడ్డం పెట్టుకొని కంపెనీ యాజమాన్యంతో ఒప్పందం కుదిరించుకొని యదేచ్ఛగా అనుమతులకు మించి అక్రమ రవాణా చేయడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధిగా నలుగురికి ఆదర్శంగా ఉండవలసిన నాయకుడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అక్రమార్జన కోసం ఈ విధంగా ప్రభుత్వం ఆస్తులను ధ్వంసం చేయడం పట్ల సంబంధిత శాఖల అధికారులు ఫ్యాక్టరీ,వాహన యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు 2

# పల్లె పండుగలో..

## ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలి



- ప్రజలతో... ప్రజలచే... ప్రజల కోసం చేస్తున్న గొప్ప అభివృద్ధి పండుగ
- 30 వేల పనులు, రూ.4,500కోట్ల నిధులతో ముందడుగు
- సంక్రాంతి నాటికి పనులు పూర్తయ్యేలా ప్రణాళిక
- అన్ని శాఖల సమన్వయంతో పనులు జరగాలి
- గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ మంత్రి ఎవరో కూడా తెలియని దౌర్భాగ్యం
- ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** 'రాజకీయాల్లో ప్రజల మన్ననలు పొందడం, వారి కోసం పాలకులతో పోరాడటం సులభమే కావొచ్చు. పరిపాలన చేతికొచ్చాక ప్రజల అభిమానం చూరగొనడం, వారి సంక్షేమాన్ని, అభివృద్ధిని జాగ్రత్తగా ముందుకు నడిపించడంలోనే అసలైన నాయకత్వం దాగుంటుంది. గ్రామగ్రామాన నేటి నుంచి వారం రోజులుపాటు సాగే పల్లె పండుగ కార్యక్రమం ఇంత నిండుగా మిగతా 7లో

## రాష్ట్రానికి ఈరోజు పర్వదినం



- అవనిగడ్డ నియోజకవర్గానికి మహత్తర ప్రాజెక్టు
- గుల్లలమోదకు క్షిపణి పరీక్ష కేంద్రాన్ని మంజూరు చేసిన కేంద్రం
- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ • 2



2

భారీ వర్ష సూచనలు ఉన్నందున

## అప్రమత్తంగా ఉండండి

కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు

## మైనింగ్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేదెవ్వరూ?

(మొదటిపేజీ తరువాయి)

కోరుకుంటున్నారు. సామాన్యుడిపై హడావుడి చేసే అధికారులు మాజీ ప్రజాప్రతినిధి ఇలాంటి అక్రమాలకు పాల్పడుతూ ఉంటే నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరించడం కరెక్టే నా?అని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన కే అగ్రహారం సమీపంలో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్ దగ్గర పాలేరు వాగు పై ఉన్న బ్రిడ్జి రోడ్డు ధ్వంసం అవ్వడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడటంతో వెంటనే స్పందించిన స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సత్వరమే మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడం జరిగింది.

ఈ విధంగా ప్రకృతి వైపరీత్యాల వలన నష్టం కొంత జరిగితే కొంతమంది స్వార్థపరుల వలన భారీ స్థాయిలో నష్టం జరిగి ప్రభుత్వానికి భారీ స్థాయిలో నష్టం వాటిల్లింది. ఈ విధంగా అధిక లోడ్ వాహనాల రవాణా వలన రోడ్లు ధ్వంసం అక్రమ మైనింగ్ త్రవ్వకాల వలన భూగర్భ జలాలు అట్టుడికి పోవడం వలన నష్టాలు ప్రజలకు ప్రభుత్వానికి లాభాలు మాత్రం ప్రజాప్రతినిధి హోదాలో ఉన్న కాంట్రాక్టర్, రామ్ కో ఫ్యాక్టరీ యాజమాన్యానికా....అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

మళ్లీ భారీ వాహనాల రాకపోకల వలన బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం ఉందని కనుక సంబంధిత జిల్లా అధికారులు స్పందించి అక్రమ రవాణా చేస్తున్న వారిపై రామ్ కో ఫ్యాక్టరీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆస్తులు కాపాడాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సహకరించిన ప్రతిఒక్కరికి అభినందనలు







(మొదటిపేజీ తరువాయి)

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలకు అస్కారం లేకుండా అంకిత భావంతో, బాధ్యతగా విధులు నిర్వహించి, విజయ వంతంగా ఉత్సవాలు నిర్వహించుటలో తోడ్పాటు నందించిన దేవాదాయశాఖ, రెవిన్యూ, వివిధ ప్రభుత్వ శాఖలవారికి, ప్రజా ప్రతినిధులకు, స్వచ్ఛంద సంస్థల వారికి, భక్తులకు, భవానీలకు, మీడియా ప్రతినిధులకు, అన్ని విభాగాల వారికి, వివిధ జిల్లాల నుండి వచ్చిన పోలీస్ అధికారులకు, లోకల్ పోలీసు అధికారులు, సిబ్బందికి ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ప్రత్యేకంగా హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ నేపధ్యంలో సోమవారం పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో ఇతర జిల్లాల నుండి దసరా మహోత్సవాల బందోబస్త్ నిర్వహించడానికి వచ్చిన పోలీస్ అధికారులకు నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు శ్రీ కనకదుర్గ అమ్మవారి శేష వస్త్రం, ఫోటో, లడ్డు ప్రసాదం అందించి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి.లు గౌతమి షాలి, ఏ.బి.టి. ఎస్.ఉదయారాణి, కృష్ణ మూర్తి నాయుడు, ఏ.డి.సి.పి.లు ఏ.సి.పి.లు, ఇనస్పెక్టర్లు, ఎస్.ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్ష సూచనలు ఉన్నందున అప్రమత్తంగా ఉండండి

**ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోండి**

**వర్షపు నీరు రోడ్లపైన నిలవకుండా డిసిల్టింగ్ పనులు ప్రారంభించండి**

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరంలో భారీ వర్షపు సూచనలు ఉన్నందున సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకునే బాధ్యత సిబ్బందిదే అని, బ్లాక్ స్పాట్లను గుర్తించి ముందుగానే డీసిల్టింగ్ ప్రక్రియని మొదలు పెట్టమని అన్నారు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర. సోమవారం సాయంత్రం కమిషనర్ 8వ డివిజన్ సిద్ధార్థ నగర్ ప్రాతంలో పర్యటించి క్షేత్రస్థాయిలో డ్రైన్ లను పరిశీలించారు. అక్కడ నుండి వెంటనే జోనల్ కమిషనర్లు, శాఖాధిపతులు, సచివాలయం సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్ల తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్లో భారీ వర్షం సూచనలు ఉన్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న ప్రజలందరికీ ఈ సమాచారాన్ని అందచేయడమే కాకుండా ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న చాకింగ్ పాయింట్లను గుర్తించి వెంటనే అక్కడున్న ప్లాస్టిక్కు, ఫ్లోటింగ్ గార్బేజ్, డీజిల్టింగ్ చేసి వర్షపు నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం లేకుండా సులువుగా వెలిపోయేటట్టు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం పడక ముందే, వర్షపు నీరు నిలువ ఉండే చోట్ల ను గుర్తించి డీజిల్టింగ్ ప్రక్రియను ను మొదలుపెట్టి, ఇప్పుడు వర్షం పడిన నీరు నిల్వ ఉండే ప్రదేశాలలో కూడా నీటి నిల్వలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షం పడిన వెంటనే సిబ్బంది మొత్తం అప్రమత్తంగా ఉంటూ ఫీల్డ్ లో వర్షపు నీటి నిలువలను ఎక్కడ నిలవకుండా చూసుకోవాలని, అధికారులు జోనల్ కమిషనర్లు వారి వారి ప్రాంతాలలో దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎదుటి భారీ వర్షం వచ్చినా వర్షాన్ని మనం ఆపలేము, కానీ వర్షం వల్ల ప్రజలు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకునే ప్రక్రియను మనం వెంటనే మొదలుపెట్టి ప్రజలను ఇబ్బంది కలగకుండా చూసుకునే టట్టు మనం చేయగలం కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని కమిషనర్ అన్నారు. బుడమేరు వరదలలో, దసరా ఉత్సవాలలో సిబ్బంది పనితీరును మెచ్చుకున్నారు. ఇప్పుడు భారీ వర్షం సూచనలు ఉన్నాయి కాబట్టి భారీ వర్షాలు పడే అవకాశాలు ఉంటాయి కాబట్టి వర్షాలు పడినప్పుడు కూడా సిబ్బంది అంతే అప్రమత్తంగా ఉంటూ ప్రజలను సురక్షితంగా చూసుకోవాలని, ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొక్వల్, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రానికి ఈరోజు పర్వదినం

**అవనిగడ్డ నియోజకవర్గానికి మహత్తర ప్రాజెక్టు**

**గుల్లలమోదకు క్షిపణి పరీక్ష కేంద్రాన్ని మంజూరు చేసిన కేంద్రం**

**అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్**

**కేంద్రం సాధన కోసం అహర్నిశలు శ్రమించిన డాక్టర్ సతీష్ రెడ్డి సత్కారం**




**అవనిగడ్డ/కోడూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తూర్పు తీరంలో నూతన క్షిపణి కేంద్రం ఏర్పాటుకు కేంద్ర రక్షణ వ్యవహారాల కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆనంద దాయకమని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం సాయంత్రం తమ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ క్షిపణి పరీక్షలకు అత్యంత అనుకూలమైన ప్రదేశంగా నాగాయలంక మండలం గుల్లలమోద ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వం శాటిలైట్ ద్వారా ఎంపిక చేయగా గత ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో భూములు కేటాయించారని తెలిపారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రహరీ నిర్మించి పర్యావరణ అనుమతులు సాధించారన్నారు. గత ప్రభుత్వంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ శంకుస్థాపనకు వస్తారని హెలిపాడ్ సిద్ధం చేసినప్పటికీ గత ప్రభుత్వం సహకారం లేకపోవడంతో పనులు ముందుకు సాగలేదన్నారు. తాజాగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సంపూర్ణ



సహకారాలు అందించడంతో ఈ క్షిపణి కేంద్రం సాకారం అయినట్లు తెలిపారు. నాటి డీ.ఆర్.డీ.ఓ చైర్మన్ డాక్టర్ సతీష్ రెడ్డి ఈ క్షిపణి కేంద్రం మంజూరు నాటి నుంచి నేటి వరకు తన సంపూర్ణ సహాయ సహకారాలు అందించారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈరోజు పర్వదినం అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారధ్యంలోని హై లెవల్ సెక్యూరిటీ కమిటీ నిర్ణయం తీసుకొని గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రం మంజూరు చేయటం ద్వారా అవనిగడ్డ నియోజకవర్గానికి మహత్తర ప్రాజెక్టు ఇచ్చిందన్నారు. ఈ కేంద్రం మంజూరులో ప్రధాన కారకులు సతీష్ రెడ్డి అని ఉదయం ఒక కార్యక్రమంలో ఆయనను కలిసి సత్కరించినట్లు తెలిపారు. తమ నియోజకవర్గంలో రూ.20 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్ల నిధులు ఇచ్చే ప్రాజెక్టు మంజూరు చేసిన దేశ ప్రధాని నరేంద్రమోడీకి బుద్ధప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ ఆధ్వర్యంలోని సెక్యూరిటీ కమిటీ కౌన్సిల్ ఈ గుల్లలమోద క్షిపణి పరీక్ష కేంద్రానికి ఆమోదం తెలిపినట్లు చెప్పారు. క్షిపణి పరీక్షలకు అనువైన భూ పరిసరాలు, అనుకూల వాతావరణం గుల్లలమోదలో ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. అనేక ప్రయత్నాల మేరకు అనేక డిజైన్లు, వనరులు పరిశీలించి ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని హై లెవెల్ కమిటీ విస్తృతంగా చర్చించి ఈ క్షిపణి పరీక్ష కేంద్రానికి అనుమతి ఇచ్చినట్టు తెలిపారు. ఈ క్షిపణి పరీక్ష కేంద్రం గుల్లలమోదులో ఏర్పాటు చేయడం ద్వారా అవనిగడ్డ నియోజకవర్గంతో పాటు జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. దీంతోపాటు ఆ కేంద్రానికి అనుబంధంగా ఉండే ల్యాబ్స్, ఇంటర్నేషనల్ సెంటర్లు, సప్లై పరిశ్రమలు ఏర్పడి సెకండరీ ఎంప్లాయిమెంట్ అవకాశాలు విస్తృతంగా పెరుగుతాయన్నారు. ఈ కేంద్రాన్ని మంజూరు చేసిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి, దేశ రక్షణ శాఖ మంత్రికి ఆయన ధన్యవాదములు తెలిపారు. త్వరితగతిన ఈ కేంద్రం గుల్లలమోదలో ఏర్పడి దేశానికి మరిన్ని క్షిపణులు అందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.



చంద్రబాబు గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నిర్మించిన ప్రహరీ





# సాంఘిక నాటకాలకు అనుమతులు, ఆంక్షలు సమంజసం కాదు



**అట్టి చర్యలు సాహిత్య సాంప్రదాయానికి విఘాతం..**

**కుంతీదేవి పండుగ ఎస్సీల మనోభావాలకు చెందిన సున్నితమైన అంశం..**

**అశ్లీలతను అడ్డుకోవాలి..**

**నాటకాలను ప్రోత్సహించాలి.**

**పామర్రు మాజీ ఎమ్మెల్యే డివై దాస్**

**పామర్రు అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** అనుమతులు ఆంక్షలు అంటూ కుంతీదేవి (గొంతెమ్మ), దసరా పండుగలకు సాంఘిక నాటకాల్ని అడ్డుకోవడం ఏమాత్రం సమంజసం కాదని పామర్రు మాజీ శాసనసభ్యులు డివై దాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. కుంతీదేవి పండుగ ఎస్సీల మనోభావాలకు సంబంధించిన అంశం అన్నారు. వారు కుంతీదేవిని తమ కులదైవంగా భావిస్తారని సాంప్రదాయబద్ధంగా ఈ పండుగను వారు ఆచరిస్తారని తెలిపారు. ఈ పండుగ సందర్భంగా ప్రదర్శించే నాటకాలకు ఆటంకం తెలపడం వారి మనోభావాలను దెబ్బతీయటమే అవుతుందన్నారు. ఈ విషయాన్ని పోలీసు అధికారులు గ్రహించాలన్నారు.అనాధిగా వస్తున్న సాహిత్య సాంప్రదాయానికి ఈ చర్యలు విఘాతమని, అశ్లీలతను అడ్డుకోవాలే తప్ప నాటకాలను ప్రోత్సహించాలని ఆయన హితవు పలికారు. ఇటీవల అనేక గ్రామాల్లో సాంప్రదాయ పండుగ నేపథ్యంలో ప్రదర్శించే నాటకాలకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం పట్ల ఆయన ఆక్షేపణ వ్యక్తం చేశారు. సినీ తదితర రంగాల్లో మాదిరిగా సాంఘిక నాటకాల్లో అశ్లీలత చోటు చేసుకోవడం లేదని వాటికి రాజమార్గంలో అనుమతులు లభిస్తున్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వినోదాన్ని, ప్రబోధాన్ని అందించే సాంఘిక నాటకాల పట్ల ఆంక్షలు ఎందుకని డివై దాస్ ప్రశ్నించారు.తెలుగు సాహిత్యంలో నాటకం సమున్నత స్థానం పొందిందన్నారు. 1860 నుంచి నాటక రంగం ప్రాచుర్యం పొందుతూ వచ్చిందన్నారు.లలిత కళల్లో ఒకటైన నాటకం రంగస్థలంపై ప్రదర్శించే అద్భుతమైన కళగా ఆయన పేర్కొన్నారు. సామాజిక స్పృహతో పాటు ప్రజలను చైతన్యవంతం చేయడంలో ఈ సాంఘిక నాటకాలు నాటి రోజుల్లో కీలకపాత్ర పోషించాయన్నారు. తద్వారా విశ్వ సాహిత్యంలో నాటకం విశిష్ట స్థానం కైవసం చేసుకుందన్నారు. నాటకాలను రాజకీయ,పౌరాణిక, చారిత్రక,సాంఘిక నాటకాలుగా వర్గీకరించారని ప్రస్తుతం సాంఘిక నాటకాలు మాత్రమే గ్రామీణ ప్రాంతాల్లో ప్రదర్శనకు నోచుకుంటున్నాయని వాటిపై ఆంక్షలు ఏమాత్రం సమంజసం కాదన్నారు. నాటక రంగ రచయితలుగా గొప్ప సాంఘిక సంఘ సంస్కర్తలు మనకు కానవస్తారని వారిలో కందుకూరి వీరేశలింగం పంతులు, గురజాడ అప్పారావు, తిరుపతి వెంకట కవులు, కోరాడ రామచంద్రశాస్త్రి, కొక్కొండ వెంకటరత్నం, వావిలాల వాసుదేవ శాస్త్రి, పానుగంటి లక్ష్మీనరసింహం, బలిజేపల్లి లక్ష్మీకాంతం, గొల్లపూడి మారుతీ రావు తదితర ఎందరో మహానుభావులు నాటక రచయితలుగా పేరుపొందారన్నారు. తెలుగు నాటక రంగాన్ని రక్షించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 1999 నుంచి నంది అవార్డులను ప్రధానం చేయడం గమనార్హం అన్నారు. సమకాలీన సమస్యలు నాటక ఇతివృత్తాంతంగా ప్రదర్శనలు జరుగుతాయని వాటివల్ల గ్రామీణ ప్రాంతంలో ప్రజా చైతన్యానికి దోహదం ఏర్పడుతుందన్నారు. నాడు గ్రామాల్లో ఉన్న మూఢనమ్మకాలు, నిరక్షరాస్యత, అంటరానితనం వగైరా రుగ్మతల నుంచి ప్రజలను వివేకవంతులను చేయడానికి నాటక రంగం ఎంతగానో దోహద పడిందని డివైదాస్ పేర్కొన్నారు. ఆ సాహిత్య సాంప్రదాయాన్ని నేడు దళితులు ఎక్కువగా కొనసాగిస్తున్నారని, దళిత వాడల్లో ఈ సాంఘిక నాటకాల ప్రదర్శనలు జరుగుతున్నాయని, వీటిపై ఆంక్షలు సక్రమం కాదన్నారు. పోలీసు రెవెన్యూ యంత్రాంగం ఈ సున్నితమైన అంశంపై దృష్టి సారించి సాంఘిక నాటకాలకు అవరోధం లేకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డివై దాస్ కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కుంతీదేవి పండుగలు, దసరా తదితర ఉత్సవాల సమయాల్లో ఈ తరహా నాటకాలు ప్రదర్శనకు నోచుకుంటాయని వీటిపై అనధికార ఆంక్షలు అమలు చేయడం వల్ల గ్రామీణ ప్రజలు తమ సాంప్రదాయాలకు విఘాతం కలుగుతుందనే భావనకు తమ మనోభావాలు దెబ్బతింటున్నాయనే అభిప్రాయానికి గురవుతున్నారని తెలిపారు. అశ్లీలతకు ఆస్కారం లేకుండా సాంఘిక నాటకాల నిర్వహణకు అనుమతులు ఇచ్చే విధంగా కృష్ణా జిల్లా కలెక్టర్, ఎస్పీలు తగిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డివైదాస్ కోరారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి తాను ఓ లేఖను పంపుతున్నట్టు ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయం



**మొవ్వ (అక్టోబర్ 14) మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు అనే కార్యక్రమం రాష్ట్ర చరిత్రలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టడం అయిందని స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ప్రారంభరోజైనా సోమవారం మండల పరిధిలోని కాజా గ్రామంలో 35 లక్షలు వ్యయంతో సి సి రోడ్లు నిర్మాణ పనులను ఎమ్మెల్యే భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ కన్న కలలు గ్రామ స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమనడానికి పల్లె పండుగ నిదర్శనం అన్నారు. ఈ పల్లె పండుగ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 450 కోట్లతో వ్యయంతో 30 వేల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా పామర్రు నియోజకవర్గంలో 24 కోట్లతో 416 అభివృద్ధి పనులు చేపట్టనున్నామన్నారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కుమార్ రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నేతలు అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అశ్వరావు పాలెం అగ్రగామిగా నిలవాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అభివృద్ధిలో అశ్వారావుపాలెం అగ్రగామిగా నిలవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం మండల పరిధిలోని అశ్వారావుపాలెం పంచాయతీ లో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాల సందర్భంగా రూ.23.60 లక్షలతో మూడు నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ భూమి పూజ చేశారు. నిజమైన పల్లె పండుగ ప్రజల అపూర్వ స్పందనకు అశ్వారావుపాలెం వేదికగా నిలిచిందన్నారు. ఈ గ్రామంలో నూరు శాతం సీసీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్,ఎంపీటీసీ సభ్యులు కటికల వసంత్, బొప్పన భాను, ఉప సర్పంచ్ యక్కటి నాగరాజు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు,, పీఆర్ డీఈ సురేష్, ఏఈ బ్రహ్మానందరావు, ఉపాధి పథకం ఏపీఓ రవికుమార్, ఈఓఆర్డి అరుణకుమారి, టిడిపి గ్రామ అధ్యక్షులు దాసినేని



శ్రీనివాసరావు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు దాసినేని నాగరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు. తమ గ్రామానికి బీటీ రోడ్డు, సీసీ రోడ్లు మంజూరు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధ ప్రసాదును ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు ఘనంగా సత్కరించారు.

## విక్కీ కౌశల్, రష్మిక మందన్నలతో బిర్లా ఓపస్ పెయింట్స్ తాజా క్యాంపెయిన్

BIRLA opus PAINTS

**విజయవాడ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్:** ఏడాది ప్రారంభంలో డెకరేటివ్ పెయింట్స్ రంగంలోకి ప్రవేశించిన అనంతరం, ఆదిత్య బిర్లా గ్రూప్ గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌లో భాగమైన బిర్లా ఓపస్ పెయింట్స్ ఇప్పుడు తన తాజా క్యాంపెయిన్ 'నయే జమానే కా నయా పెయింట్' అంటే 'కొత్త యుగానికి కొత్త పెయింట్'ను ప్రారంభించింది. లియో బర్నెట్ ఇండియా రూపొందించిన ఈ చిత్రంలో భారతీయులు అత్యంత ఇష్టపడే ఇద్దరు నటులు విక్కీ కౌశల్, రష్మిక మందన్న, బ్రాండ్ అంబాసిడర్‌లుగా తన ప్రత్యేక, విలక్షణమైన లక్షణాలు, నాణ్యత గురించి ఈ ప్రచారంలో మాట్లాడతారు. అలాగే నీనా గుప్తా, సౌరభ్ శుక్లా వంటి అనుభవజ్ఞులైన, బహుముఖ నటులు ఇందులో ఉన్నారు.

## ఐడీఎఫ్ ఇండియా కన్వెన్షన్‌లో డేటా ఆధారిత పద్ధతి ఆవిష్కరణ

**విజయవాడ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్:** ఒక ప్రైవేట్, లాభాపేక్ష లేని పరిశోధనా సంస్థ అయిన ఇండియా డెవలప్‌మెంట్ ఫౌండేషన్ (ఐడీఎఫ్), అన్ని ఆన్‌లైన్ గేమింగ్ ఫార్మాట్‌లలో నైపుణ్యం యొక్క ప్రాముఖ్యాన్ని గణాంకపరంగా నిర్ణయించగల పరిమాణాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను అందించే ఆన్‌లైన్ గేమ్‌లలో నైపుణ్యం యొక్క పాత్ర నమూనాపై ఒక నివేదికను ప్రచురించింది. అనుభవం ద్వారా నైపుణ్యం ఎలా సంపాదించబడుతుందో చివరికి ఆన్‌లైన్ గేమింగ్‌లో గెలుపును నిర్ణయిస్తుందో అర్థం చేసుకోవడానికి సైద్ధాంతిక ఫ్రేమ్‌వర్క్‌ను అందించడానికి ఇది మొదటి అధ్యయనం. భారతీయ గేమింగ్ కన్వెన్షన్ 2024లో పాలసీ రూపకర్తలు, పరిశ్రమ వాటాదారులచే నివేదిక ప్రారంభించబడింది. ఈ అధ్యయనం యొక్క ఫలితాలు ఆన్‌లైన్ గేమింగ్ పరిశ్రమకు సంబంధించిన విధానాలు అసలైన వాస్తవాలకు, ఆచరణలో ఉన్న చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించగలవు. నైపుణ్య ఆధారిత గేమ్‌లను చట్టబద్ధమైన వ్యాపార కార్యకలాపంగా గుర్తించడాన్ని బలపరుస్తాయి.

## కోతముక్క ఆటగాళ్లు నలుగురిపై కేసు నమోదు

**కంచికచర్ల అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** కోతముక్క బృందంపై ఎస్ఐ మెరుపు దాడి చేసి భారీ మొత్తంలో నగదు స్వాధీనం చేసుకున్నారు మండలంలోని గొట్టుముక్కల గ్రామము నుండి గట్టు వెళ్లే డొంక రోడ్డు లో కోత ముక్క ఆడుతున్న వారిని ఎస్ఐ బి రాజు అదుపులోకి తీసుకున్నారు. 4 వ్యక్తులు, వారి వద్ద రూ.5,02,000లు నగదు దొరకగా నలుగురి పై కేసు నమోదు చేశారు. పేకాటలో భారీ మొత్తం నగదు దొరకటం ఇదే అని చెప్పవచ్చు.

## కేవీకే ప్రధాన శాస్త్రవేత్తగా సుధారాణి బాధ్యతలు



**ఘంటసాల, మేజర్ న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్తగా డాక్టర్ డి.సుధారాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ సుధారాణి ఉయ్యూరు చెరకు పరిశోధన స్థానంలో సీనియర్ శాస్త్రవేత్తగా విధులను నిర్వర్తించి బదిలీపై ఘంటసాలకు విచ్చేశారు. కేవీకే శాస్త్రవేత్తలు సమన్వయంతో రైతులకు పలు సూచనలు అందజేస్తామన్నారు. రైతులకు మేలైన విత్తనాలు అందించడంతో పాటు సస్యరక్షణ,సస్య పోషణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులను గూర్చి వివరిస్తామన్నారు.చేపల, పెంపకం,కోళ్లు, మేకలు పెంపకం తేనెటీగలు పెంపకం,పుట్టగొడుగుల పెంపకం, తదితర అంశాలపై విడతలు వారీగా నిర్వహించే శిక్షణలను రైతులు వినియోగించు కోవాలన్నారు. డాక్టర్ సుధారాణిని కేవీకే శాస్త్రవేత్తలు వి. మంజువాణి, బి.నవీన్ జీ.కృష్ణవేణి, ఎం.వెంకటలక్ష్మి, సుబ్బారెడ్డి, సాయి అభినందించారు.

## తైక్వాండోలో బంగారుపతకం సాధించిన విద్యార్థికి అభినందనలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** స్కూలేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీల్లో చల్లపల్లి మండలం రామానగరం శ్రీచైతన్య స్కూల్ విద్యార్థిని గూడపాటి ఏక్తా ప్రియ బంగారు పతకం సాధించింది. తిరుపతిలో మూడు రోజులపాటు జరిగిన పోటీల్లో ఆరవ తరగతి విద్యార్థిని ఏక్రాప్రియ అండర్ 14(18- 20 కిలోలు) విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయస్థాయికి ఎంపికైంది. సోమవారం విద్యార్థినిని ప్రిన్సిపాల్ డి.సురేష్, సుబ్బు తైక్వాండో వారియర్స్ అకాడమీ కోచ్లు కె.సుబ్బు, ఎస్. జాహ్నవిలు అభినందించారు.



## నివాస గృహంపై విరిగి పడిన తాడిచెట్టు



**కోడూరు, మేజర్ న్యూస్ :** బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన కారణంగా గత కొద్దిసేపటి క్రితం ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి తాడిచెట్టు విరిగి నివాసగృహంపై పడిన సంఘటన కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఓడుగు పున్నారావు నివాస గృహం ప్రక్కన ఉన్న తాడిచెట్టు సోమవారం ఒక్కసారిగా విరిగి ఇంటి పై పడింది. ఈ ఘటనలో అదృష్టవశాత్తు ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఇంటి పై రేకులు మాత్రం పూర్తిగా ధ్వంసం అయ్యాయి.

## హుండీ ఆదాయం రూ.34,296లు





**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు మండలం, లింగా రెడ్డిపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ వేలమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన రోజున ఏర్పాటు చేసిన హుండీ ది.1.04.2024 నుంచి ది:13-10-2024 వరకు ఉన్న మొత్తాన్ని లెక్కించగా రూ.34,296లు వచ్చాయి. హుండీ లెక్కింపు కార్యక్రమం గ్రామస్తుల సమక్షంలో జరిగింది.

## సా.6 తర్వాత ఇసుక క్వారీలోనికి ఎడ్ల బండ్లు నిషేధం

### తహసీల్దార్ నవీన్ కుమార్



**పామర్రు అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని పమిడిముక్కల మండలంలో గల గ్రామాల్లోని ఇసుక క్వారీల నుండి సాయంత్రం 6 గంటల తరువాత ఎడ్లబండ్లతో ఇసుకను తరలించడం నిషేధిస్తున్నట్లు తహసీల్దార్ కె.నవీన్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని లంకపల్లి, అప్పారావుపేట గ్రామాల్లో గల ఇసుక రేవుల నుండి సాయంత్రం ఆరు తర్వాత ఇసుక తరలింపును నిషేధిస్తున్నట్లు చెప్పారు. ఎడ్లబండ్ల ద్వారా ఇసుకను తరలించి నిల్వ చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లంకపల్లి, అప్పారావుపేట ఇసుక క్వారీల వద్ద గ్రామ రెవిన్యూ అధికారులను, గ్రామ రెవెన్యూ సహాయకులను కాపలాగా ఉంచుతున్నామన్నారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా క్వారీలోనికి ప్రవేశించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ మండలంలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించాల్సిందిగా ఆయన కోరారు.

**పమిడిముక్కల మండల ప్రజలకు విజ్ఞప్తి**

బంగాళఖాతంలో ఏర్పడిన పరిస్థితుల వలన రాబోయే మూడు రోజులలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండవలెనని, పాత, పాడుబడిన ఇండ్లలో ఉండరాదని ప్రజలను కోరుతున్నట్లు తహసిల్దార్ కె.నవీన్ కుమార్ తెలిపారు. పమిడిముక్కల తహసీల్దార్ కార్యాలయం లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించడం జరుగుతుందన్నారు.

## డిప్యూటీ సీఎంకి స్వాగతం పలికిన కృష్ణాజిల్లా ఎస్పీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కంకిపాడులో ఈ రోజు జరగనున్న పల్లె పండుగ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం, పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలో పాల్గొననున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ని కంకిపాడు సభా ప్రాంగణంలో కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి సాదర స్వాగతం పలికారు.

# మెరుగైన పాలన అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది

**రూ.1.40 కోట్ల నిధులతో చేయనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే రావి**





**నందివాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు మెరుగైన పాలన అందించి వారికి మంచి చేసేందుకే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం మండలంలో జరిగిన పల్లె పండగ కార్యక్రమంలో కూటమినేతలు అధికారులతో కలిసి రావి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావి మాట్లాడుతూ రూ.30.25లక్షల రూపాయలనిధులతో నందివాడలో గ్రామంలో,40 లక్షల రూపాయలతో తుమ్మలపల్లిలో,45.01 లక్షల రూపాయలు లక్ష్మీ నరసింహ పురంగ్రామంలో,రూ.25 లక్షల రూపాయలతో కుదరవల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి నేత వెనిగండ్ల రామకృష్ణ (నాని) భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో పల్లె పండగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల వ్యవధిలో గ్రామాల్లో నాలుగున్నర వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామాల్లో ఎంత అభివృద్ధి జరిగింది పంచాయతీ వ్యవస్థ ఎంత నిర్వీర్యం అయ్యిందో ప్రజలందరికీ తెలుసన్నారు. గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి వెనిగండ్ల రాము అన్ని విధాలుగా కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా రావి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, గుడివాడ బి.జె.పి కన్వీనర్ దావులూరు సురేంద్రబాబు,టిడిపి నాయకులు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, చాట్రగడ్డ రవి,యలమంచిలి సతీష్,ఎంపీపీ పెయ్యల అదాం, ఎం.పి.డి.ఓ. మల్లీశ్వరి, తాశీల్దార్ రఘురాం రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ రవికుమార్,%గా.జు% సూరిబాబు, నందివాడ గ్రామ టిడిపి నాయకులు నంబూరి రాకేష్, కొల్లి సుధాకర్, రావూరి ఏడుకొండలు, రాయపాటి రమేష్, వీర్ల శివ, నెరుసు నాగరాజు,తుమ్మలపల్లి గ్రామ టిడిపి నాయకులు సర్పంచ్ సింగాల రాధాకృష్ణ,ఎరికపాటి రత్నప్రసాద్,సాదం సాంబయ్య,చినబాబు,గద్దె సురేష్, లక్ష్మీ నరసింహపురం టిడిపి నాయకులు సింగవరపు బాబురావు, సుంకర శ్రీను, పి.లక్ష్మీ ప్రసాద్, మాధవ, సింహాద్రి, నాగరాజు, శ్రీనివాసు, పెద్దిరాజు, వినయ్,దాలయ్య, కుదరవల్లి గ్రామ టిడిపి నాయకులు మసిముకు వేణుగోపాల్, గుజ్జుల మోజేష్, ఆండాలయ్య, మావులూరి జాను, గంగుల సత్తిబాబు, కలగంటి కమలాకర్ పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రహదారి అభివృద్ధి పనులను చేపట్టాలని డిప్యూటీ సీఎం ఆదేశంపై ఎమ్మెల్యే హర్షం





**పామర్రు అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** అడిగిన వెంటనే శిథిలావస్థకు చేరిన రహదారిని అభివృద్ధి చేయాలని అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించడం పట్ల పామర్రు నియోజకవర్గ శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కంకిపాడులో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న పవన్ కళ్యాణ్ ను కంకిపాడు, గొడవర్రు, రొయ్యూరు రోడ్డు దుస్థితిని వివరించి ప్రజల ఇబ్బందులను పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన పవన్ కళ్యాణ్ వెంటనే ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనిపై పామర్రు శాసనసభ్యుడు కుమార్ రాజా హర్షం వ్యక్తం చేస్తూ తాను ఇప్పటికే ఈ రోడ్డు అభివృద్ధి గురించి ప్రతిపాదనను జిల్లా కలెక్టర్కు అందజేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో బోడె ప్రసాద్ ఈ సమస్యను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్‌కు ఆయన ఈ సందర్భంగా పామర్రు నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# అర్జీలు గడువులోగా పరిష్కరించాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు క్షేత్రస్థాయిలో తప్పనిసరిగా విచారణ నిర్వహించి అర్జీ దారుని సమస్యలు విని, పరిష్కరించాలని డి.ఆర్.ఓ కే చంద్రశేఖర రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్లో మీటింగ్ హాల్లో డిఆర్ఓ, కె ఆర్ ఆర్ సి ప్రత్యేక ఉప కలెక్టర్ శ్రీదేవి మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లాలో అర్జీల పరిష్కారంపై సమీక్షించారు ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అధికారులు ప్రజల నుండి వచ్చిన అర్జీలు గడువులోగా పరిష్కరించాలన్నారు. వచ్చిన అర్జీలు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించాలని అర్జీ దారులతో మాట్లాడాలని, వారి సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించాలన్నారు. కోర్టు కేసులకు సంబంధించి కోర్టు ధిక్కరణ కేసులలో సత్వరమే ఒకాలత్తులు ఫైల్ చేయాలన్నారు.ఆర్టిఐ యాక్ట్ అమలకు సంబంధించి ప్రతి శాఖలో నోటిఫై చేయబడిన పి ఐ ఓ, ఏపీఐవో, మొదటి అప్పిలేట్ అధికారి వివరాలు వెంటనే సమర్పించాలన్నారు. వివరాలు ప్రతి కార్యాలయంలో డిస్ప్లే చేయాలని, ఈ సమాచారం డిస్ట్రిక్ట్ పోర్టల్ లో కూడా పెడతామన్నారు. ప్రతి నెల 5వ తేదీలోగా ఆర్టిఐ పిరియాడికల్ రిపోర్టులు పంపాలన్నారు. కె ఆర్ ఆర్ సి ప్రత్యేక ఉపకలక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయాల నుండి వచ్చిన అర్జీలు తగిన విచారణ నిర్వహించాలని, విచారణ నివేదికలను కలెక్టరేట్లో అర్జీల విభాగానికి పంపితే జిల్లా కలెక్టర్ వారి ఆమోదం కొరకు ఫైల్ పెట్టడం జరుగుతుందని, కలెక్టర్ వారి ఆమోదంతో క్లోజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ విధానాన్ని జిల్లాలో అన్ని శాఖల అధికారులు అనుసరించాలన్నారు. మీకోసంలో అందిన అర్జీలలో.... తోట్లవల్లూరు మండలం రొయ్యూరు గ్రామ పరిధిలో తాము పండించిన వరి, పసుపు పంటలు వరద ముంపుకు గురయ్యాయిని, నష్టపరిహారం అందలేదని మోర్ల సత్యనారాయణ, శివ పార్వతి, లుక్క శివ నారాయణ, రమాదేవి తదితర రైతులు మీకోసం లో అర్జీలు సమర్పించారు. పెడన మండలం సేరివర్తులపల్లి, ముచ్చలిగుంట గ్రామానికి చెందిన రైతులు జన్ను నారాయణమ్మ, పుట్టి బ్రహ్మయ్య అధిక వర్షాలకు దెబ్బతిన్న వరి పంటకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ అర్జీలు సమర్పించారు స్థానిక కాలెఖాన్ పేటకు చెందిన తుమ్మ రాఘవులు ఆధార్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఈ సమావేశంలో డి యం హెచ్ ఓ డాక్టర్ జి.గీతాబాయి, డీఈవో తహెరా సుల్తానా, హౌసింగ్ పీడీ ఎస్ వెంకట్రావు, ఉద్యాన శాఖ అధికారి జే.జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, సిపిఓ గణేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పల్లె పండుగ





**కంచికచర్ల అక్టోబర్ 14 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకమని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.పల్లెలను ప్రగతి బాట పట్టించేందుకు పల్లె పండుగ కార్యక్రమం ద్వారా కంచికచర్ల పలు వార్డులలో ఎన్ఆర్ఈజీఎస్, పంచాయతీ 22 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘ నిధులతో ఏర్పాటు చేసిన 33 సీసీ రోడ్ల, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు కోటితో స్థానిక పలు వార్డుల లో డ్రైనేజ్ సిసి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తో పాటు నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి కూటమి నాయకులతో కలిసి సోమవారం శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో గ్రామాల అభివృద్ధి నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీ నాయకులకే దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో దోచుకోవటం దాచుకోవటం తప్ప గ్రామాలు, ప్రజల అభివృద్ధినీ పట్టించుకున్న నాధుడు లేడని ఎద్దేవా చేశారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామాలను సహకారం చేసుకునేందుకు నడుంబిగించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు నందిగామ నియోజకవర్గానికి ఎన్ఆర్ఈజీఎస్ క్రింద20 కోట్లు రూపాయల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అందులో ఒక కంచికచర్ల పట్టణానికే పలు వార్డులను అభివృద్ధి పనులు చేపట్టేందుకు సిసి రోడ్లు డ్రైనేజ్ నూతననిర్మాణాలు చేపట్టేందుకుకోటి రూపాయలు ప్రభుత్వనిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించడమే పల్లె పండుగ ముఖ్య ఉద్దేశం అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు నియోజకవర్గంలో ప్రతి పల్లె ప్రగతి బాట పట్టించేందుకు అన్ని విధాల చేయూత నిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఎమ్మెల్యే సౌమ్య కృతజ్ఞతలును తెలిపారు. నందిగామ నియోజకవర్గజనసేన కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవి మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రూ, 4.500 కోట్లతో చేపట్టే 30 వేల అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన చేయనున్నట్లు అలాగే ఈ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా3 వేల కిలో మీటర్ల మేర సిమెంట్ రోడ్లు 500 కిలోమీటర్ల తారు రోడ్లు 25వేల గోకులాలు పదివేల వాన నీటి సంరక్షణ కందకాలనుపల్లె పండుగ వారోత్సవాల్లో గ్రామాల అభివృద్ధికి నేడు తొలి అడుగుకు సహకరించి నిధులను మంజూరుచేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు రమాదేవి తెలియజేశారు.



భూమి పూజకు విచ్చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను జనసేన నందిగామ నియోజకవర్గ కన్వీనర్ తంబళ్లపల్లి రమాదేవిని స్థానిక నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతలు పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు సర్పంచ్ వేల్పులు సునీత మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ నన్నప నేని నరసింహారావు జనసేన నాయకులు నాయిని సతీష్ దేవి రెడ్డి శ్రీనివాసరావు ఓంకార్ ఎంపీడీవో లక్ష్మి కుమారి, సిఐ చవాన్ పి ఆర్,డి ఈ ఎం శ్రీనివాస్, పిఆర్ఏ ఈ రవికుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రమాదేవి మండల సమైక్య అధ్యక్షురాలు నల్ల నాగుల అరుణ ఏపిఎం శ్రీనివాస్ పలువురు ఎంపీటీసీ, వార్డు సభ్యులతోపాటు సీసీలు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కృష్ణాజిల్లాలో మద్యం షాపులకు లాటరీ





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లాలో మద్యం షాపులకు లాటరీ పద్ధతిలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ సమక్షంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నూతన మద్యం పాలసీ ప్రకారం కృష్ణాజిల్లాలో 123 మద్యం షాపులకు లాటరీ పద్ధతిలో మద్యం షాపుల కేటాయింపు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలో 123 షాపులకు 2942 దరఖాస్తులు వచ్చాయని, వీటి ద్వారా రూ.58.84 కోట్ల ప్రభుత్వానికి వచ్చాయని అన్నారు. జిల్లాలో అత్యధికంగా తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో షాప్ నెంబర్ 117 కు 57 దరఖాస్తులు వచ్చాయని, తదుపరి ఉయ్యూరులో షాపు నెంబర్ 116 కు 52 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డీఓ కె.స్వాతి, ఎక్సైజ్ స్టేషన్‌ల వారి నియమించబడిన పరిశీలకులైన అధికారులు, ఎక్సైజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో రూ.5కోట్లతో అభివృద్ధి పనులకు భూమిపూజలు





**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మండలంలో 10098 మీటర్లు పొడవునా రహదారుల నిర్మాణ అభివృద్ధి పనులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి (ఎన్.ఆర్.ఈ.జి.ఎస్) రూ.5కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు తెలిపారు. ఆయన సోమవారం రెడ్డిగూడెం మండలంలోని పల్లెపండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన రహదారుల నిర్మాణానికి భూమిపూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ అన్నేరావుపేటలో 604 మీటర్ల పొడవునా నిర్మించనున్న 4 రహదారులకు రూ.29.20 లక్షలు, కూనపరాజుపర్వలో 1160 మీటర్ల పొడవునా నిర్మించనున్న 5 రహదారులకు రూ.57.00 లక్షలు, మద్దులపర్వలో 952 మీటర్ల పొడవునా నిర్మించనున్న 4 రహదారులకు రూ.45.90 లక్షలు, ముచ్చినపల్లిలో 600 మీటర్ల పొడవునా నిర్మించనున్న 2 రహదారులకు రూ.30.00 లక్షలు, నాగులూరులో 1105 మీటర్ల పొడవునా నిర్మించనున్న 4 రహదారులకు రూ.48.00 లక్షలు, నరుకుళ్లపాడు 512 మీటర్ల పొడవునా నిర్మించనున్న 3 రహదారులకు రూ.23.00 లక్షలు,పాత నాగులూరులో 280 మీటర్ల పొడవునా నిర్మించనున్న 1 రహదారికి రూ.13.00 లక్షలు, రంగాపురంలో 1430 మీటర్ల పొడవునా నిర్మించనున్న 5 రహదారులకు రూ.75.30 లక్షలు, రెడ్డిగూడెంలో 2371 మీటర్ల పొడవునా నిర్మించనున్న 11 రహదారులకు రూ.122.55 లక్షలు, రుద్రవరంలో 644 మీటర్ల పొడవునా నిర్మించనున్న 5 రహదారులకు రూ.33.60 లక్షలు, శ్రీరాంపురంలో 440 మీటర్ల పొడవునా నిర్మించనున్న రహదారులకు రూ.22.45 లక్షలు మంజూరు చేశామని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వెల్లడించారు. ఏపీని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు. మహాకూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కే విజయబాబు, మండల పార్టీ అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, పాలంకి మోహన మురళి రెడ్డి,జానలపాటి వేణుగోపాల రెడ్డి పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, చేబ్రోలు రాజు, అడప రాంబాబు, రెడ్డిగూడెం ఉప సర్పంచ్ బాబు, జనసేన,బిజెపి మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.



## కానూరు పంచాయతీలో పల్లె పండగ

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సోమవారం కానూరు గ్రామ పంచాయితీలో కృష్ణజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోపు సత్యనారాయణ, మండల పార్టీ అద్యక్ష్యుడు కుంచె దుర్గా ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి లంకె శేషగిరిరావు అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రోడ్ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమం నేటి నుంచి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించనున్నారు. రూ.,4,500 కోట్ల నిధులతో 30 వేలకు పైగా పనులు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది ఇందులో సీసీ రోడ్స్, బీటీ రోడ్స్, ప్రభుత్వ భవనాలకు ప్రహరీ గోడ, సీసీ డ్రైనేజీ లు మొదలగు పనులకు నిధులు కేటాయించడం జరిగింది ఈ కార్యక్రమంలో మీనవల్లి నాగేశ్వర రావు, చేయబోయిన సత్యనారాయణ, గోపునరేష్, పీత రాము, దివి మహేష్, గోపు వెంకట రమణ, ఈవన సత్యనారాయణ, దాసి విజయ్ కుమార్, బొలిశెట్టి నాని, వంక కాశీ, కాకర్ల కాంతా రావు, కొక్కిలిగడ్డ ప్రభుదాస్, సుబ్బారెడ్డి,సిరివెళ్లా సాంబయ్య, వెంకటేశ్వర రెడ్డి, యుగంధర్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ అమ్మవారిని దర్శించుకున్న జెడ్పీటీసీ



**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామంలో ఎస్సీటికాలనీ కొలువైయున్న శ్రీ అంకమ్మ అమ్మవారిని కోడూరు జెడ్పీటీసీ సభ్యులు యాధవరెడ్డి వెంకట సత్యనారాయణ దర్శించుకుని ప్రతేక పూజలు నిర్వహించారు.. గత పది రోజులుగా శ్రీదేవి శరన్నవరాత్రుల పర్వదినాలును పురస్కరించుకుని అమ్మ వారికి ప్రతేక పూజలు నిర్వహించి ముగింపు సందర్భంగా, ఈరోజు అమ్మ వారి ఆలయంలవద్ద గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఆద్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని, అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొననున్నారు.



## ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారమే పరమావధిగా

# మీకోసం..

**జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు**

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కొరకు ప్రతి సోమవారం నిర్వహించే 'మీకోసం' కార్యక్రమంను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు నిర్వహించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ ఫిర్యాదులను చట్టపరిధిలో విచారణ జరిపి పరిష్కరి స్తామని ఫిర్యాదిదారులకు భరోసా. ఫిర్యాదులను గూర్చి సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి చట్టప్రకారం నిర్దేశించిన గడువులోగా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను కోరారు.

## కిడ్నీ బాధితుడు అబ్దుల్ సుభానీకి సాయం



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లికి చెందిన కిడ్నీ బాధితుడు అబ్దుల్ సుభానీకి ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ వేములపల్లి సురేష్ అండగా నిలిచారు. చల్లపల్లి మండలం పురిటిగడ్డలోని ఐవీఎం కార్యాలయంలో సుభాని పిల్లలు నక్రాన్, సుహాన్ విద్యాభ్యాసం కోసం రూ.20వేలు ఆర్థిక సాయం అందచేశారు. సుభానీకి రెండు కిడ్నీలు దెబ్బతిన్న నేపథ్యంలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్ సమయంలో తనవంతుగా ఆర్థికసహాయం అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఐవీఎం ట్రస్ట్ డైరెక్టర్ వేములపల్లి రోజా, ప్రముఖ న్యాయవాది తుటారం ప్రసాద్, పట్నాల రాజా పాల్గొన్నారు.

## దశరా ఉత్సవాలలో పలువురు ప్రముఖులకు సత్కారం



**బంటుమిల్లి మేజర్ న్యూస్:** దశరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా పలువురు ప్రముఖులు, ఉభయ దాతలు, అమ్మవారి భక్తులకు బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ దేవాలయం తరుపున ఘనంగా సన్మాన, సత్కారాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త గరికిపాటి కూనారావు, కనక దుర్గమ్మ తల్లి సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు జానకీ లక్ష్మి దంపతులు బంటుమిల్లి హైదరాబాదులోని ఉభయ దాతలను స్వయంగా కలసి బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందచేశారు. బంటుమిల్లి శ్రీ కనక దుర్గమ్మ తల్లి దేవాలయం తరుపున అమ్మవారి సేవకులు ఎస్.ఎస్. ఆర్.ఆంజనేయులు జానకీ లక్ష్మి దంపతులు మంచిర్యాల రిటైర్డ్ పోలీస్ సూ పరింటెండెంట్ గూడూరు సత్యనారాయణ మూర్తి సతీమణి విశ్వ భారతికు చీర,సారె అందజేసి శాలువాతో సత్కరించారు.

## మండల పూజలకు సిద్ధం అవుతున్న అయ్యప్పలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శబరిమలలో నవంబర్ 16 నుండి ప్రారంభం అయ్యే మండల పూజలకు అయ్యప్ప భక్తులు మాలధారణతో సిద్ధం అవుతున్నారు. విజయ దశమి నుండి మొదలైన మాలధారణలు సోమవారం పతాక స్థాయికి చేరుకున్నాయి. అవనిగడ్డకు చెందిన సీనియర్ గురుస్వామి తుర్లపాటి రామమోహన్ రావు స్వామి వేకనూరు శివాలయంలో పలువురికి దీక్షా విధులు, యాత్ర విధి వివరించి మాలధారణ గావించారు. సురేష్ స్వామి, నాగరాజు స్వామి, సునీల్ స్వామి తదితరులు మాలలు ధరించారు. ఈ నెల 18 నుంచి అవనిగడ్డ ఇండియన్ బ్యాంక్ మేడ మీద ఏర్పాటు చేసిన పీఠం లో నూరు రోజులపాటు భక్తుల సహకారంతో అన్నదానం చేస్తున్నట్లు గురుస్వామి తెలిపారు.

# పారిశుధ్య నిర్వాహణలో లోపం లేకుండా చూసుకోండి






**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలి అని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం సాయంత్రం తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, పటమట హై స్కూల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ప ర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న అధికారులతో అన్నారు. ముందుగా కృష్ణవేణి కాట్ లో పర్యటించి అక్కడ జరుగుతున్న పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. భవాని భక్తులు విడిచి పెట్టే రెడ్ క్లాత్ ను ఎప్పటికప్పుడు తీసేస్తూ పరిశుద్ధ నిర్వహణ పక్కగా జరిగేటట్టు చూసుకోవాలని అధికారులు ఎప్పటికప్పుడు ప్రేవేక్షిస్తూ ఉండాలని ఆదేశాలించారు. తదుపరి పటమట హైస్కూల్ రోడ్ లో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చూసుకోవాలని ప్రజారోగ్య సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు, అలాగే బా త్రూంలో నిర్వహణ, నీటి సర ఫరా ఇంజనీరింగ్ తదితర అంశాలు ఇంజనీరింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. అన్న క్యాంటీన్ కిచెన్ లో ఉన్న ప్లేట్లు పరిశుభ్రంగా ఉన్నాయా లేవా అని దగ్గరుండి పరిశీలించారు. అన్న క్యాంటీన్ స్పెషల్ ఆఫీసర్లు ఆహారంలో నాణ్యత ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొక్వల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఇతర ఇంజనీరింగ్, సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.



## వరద బాధితులకు టీవీ టెక్నీషియన్స్ చేయూత



**నందిగామ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** గత నెలలో భారీ వరద ముంపునకు గురైన టీవీ టెక్నీషియన్ల కుటుంబాలకు సోమవారం నాడు ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ అసోసియే షన్ ట్రేడ్ యూనియన్ తరపున రెండవ విడతలో భాగంగా ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ ఎంఏ.పాషా ఆధ్వర్యంలో జగ్గయ్యపేట లోకల్ పెనుగంచిప్రోలు, అనిగండ్ల పాడు, బూదవాడ మండలాలలో మొత్తం 21మందికి టెక్నీషియన్లకు ఒక్కొక్కరికి 10000 చొప్పున ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రెసిడెంట్ పాషా మాట్లాడుతూ గత ప్రభుత్వం కన్నా ఈ కూటమి ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వరద బాధితులను నూటికి నూరు శాతం ఆదుకున్నారు..వరద బాధితులను కూడా ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నామని గుర్తు చేశారు.గత ప్రభుత్వంలో సీఎంను కలిసి రాష్ట్రంలో ఉన్న 3,000 వేల మంది టెక్నీషియన్సల సాధక బాధలు తెలియజేయడానికి ఎన్ని సార్లు ప్రయత్నించినా గాని మాకు అపాయింట్మెంట్ దొరకలేదు.ఇప్పుడున్న ఈ కూటమి ప్రభుత్వం మీద టీవీ టెక్నీషియన్‌కు కూడా పూర్తి నమ్మకం ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మాకు అండగా ఉంటుందని ఆశిస్తూ త్వరలో సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని కలుస్తామని తెలిపారు.

## ప్రత్యేక అలంకారంలో బాల శివశంకర భగవాన్



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దక్షిణ చిరువోలు లంక వద్ద కృష్ణానది పాయలో వెలసిన బాల శివ శంకర భగవాన్‌కు విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం శరత్ ఋతువు ఆశ్వీజయమాసం శు క్లపక్షం ద్వాదశి తిధిని పురస్కరించుకొని సోమవారం స్వామి వారికి ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించగా ఆలయ అర్చకులు సుబ్బయ్య శాస్త్రి గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా నలుమూల నుండి కాక పలు జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పుట్టలో పాలు పోసి విఘ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ నిర్వాహకురాలు గుడిసేవ విజయలక్ష్మి స్వయంగా పర్యవేక్షించారు.

## గ్రామాల్లో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి కృషి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం సాయంత్రం పంచాయతీ పరిధిలోని లంకమ్మమాన్యంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14 నుంచి 21వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల సమగ్ర అభివృద్ధికి పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తివెంకటేశ్వరరావు, సర్పంచ్ గోరుముచ్చు ఉమా, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు పంచాయతీరాజ్ డిఈఈ పగడాల సురేష్, ఉపాధి పథకం ఏపీఓ రవికుమార్,ఈఓపీ ఆర్ డి అరుణకుమారి, పి ఆర్ ఏ ఈ, పంచాయతీ ఇంచార్జ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నందిగామలో డివిజనల్ పీఆర్ఓ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



**నందిగామ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్:** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, నందిగామ కేంద్రంగా సమాచార శాఖ డివిజనల్ పిఆర్ఓ కేంద్రం తక్షణమే ఏర్పాటు చేయాలని ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పఠాన్ మీరాహుస్సేన్ ఖాన్ డిమాండ్ చేశారు. ఇటీవల వచ్చిన నందిగామ ఆర్డీఓ బాలకృష్ణాని మర్యాద పూర్వకంగా కలిసిన ది న్యూ ఇండియన్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు,పల్లెక్రాంతి దినపత్రిక స్టేట్ బ్యూరో పి.మీరాహుస్సేన్ ఖాన్,ఉమ్మడి కృష్ణా జిల్లా గౌరెల, మేకల సంఘం ఛైర్మన్ దుద్దుకూరి వెంకటకృష్ణారావు,పఠాన్ సైదాఖాన్ తదితరులు..ఈ సందర్భంగా ఆర్డీఓ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మీరాహుస్సేన్ ఖాన్ మాట్లాడుతూ నందిగామ రెవెన్యూ డివిజన్ కేంద్రంగా సమాచార డివిజనల్ పిఆర్ఓ కేంద్రాన్ని నందిగామలో ఏర్పాటు చేయాలని ఆర్డీఓను కోరారు.ఆర్డీఓ బాలకృష్ణ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు వారధి లాంటి వారని తన వంతు జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని,డివిజనల్ పిఆర్ఓ కేంద్రం విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని హామీ ఇచ్చారు.అనంతరం జర్నలిస్టులు ఆర్డీఓకు ధన్యవాదాలు తెలిపారు.

# పల్లె పండుగలో.. ప్రతి ఒక్కరి భాగస్వామ్యం కావాలి







(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుంటే మదిలో ఆనందంగా ఉంది. ఎన్నికల ముందు కూటమి జట్టుగా ముందుకు వెళితేనే రాష్ట్రాభివృద్ధి పరుగులు తీస్తుందని నేను నమ్మి తీసుకున్న నిర్ణయం సరైందే అనిపిస్తోంద'ని ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ప్రజల కోసం తీసుకునే ఏ నిర్ణయం అయినా వారి మధ్యనే జరగాలి.. వారితోనే జరగాలి.. వారి వల్లనే జరగాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఎలాంటి గుట్టుమట్లకు తావివ్వకుండా పారదర్శకంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వారం రోజుల పాటు పల్లెల్లో నిర్వహించబోయే 'పల్లె పండుగ' కార్యక్రమాన్ని కంకిపాడులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. కంకిపాడు, పునాదిపాడుల్లో చేయతలపెట్టిన పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 23వ తేదీన నిర్వహించిన గ్రామ సభల్లో 30 వేల పనులకు తీర్మానాలు చేశారు. ప్రజలంతా కలిసి తమ గ్రామాల్లో కావల్సిన అభివృద్ధి పనులను వారే తీర్మానించుకున్నారు. దీనిలో ప్రజా ప్రతినిధుల ప్రమేయం లేదు. పూర్తిగా ప్రజలు తీసుకున్న అభివృద్ధి పనులకు నేటి నుంచి వారం రోజులపాటు శంకుస్థాపనలు జరగనున్నాయి. సంక్రాంతి నాటికి పనులు పూర్తి కావాలన్నదే లక్ష్యం. కీలకమైన పనులన్నీ ఇప్పటికే గుర్తించాం. దానికి కలెక్టర్లు పరిపాలన ఆమోదాలు ఇచ్చారు. దీంతో పనులన్నీ మొదలు కానున్నాయి. ప్రతి పనికి సంబంధించి పూర్తి సమాచారం తెలుసుకునేలా సమాచార బోర్డులు ఏర్పాటు చేయనున్నాం. శంకుస్థాపన చేసిన దగ్గరే ఆయా పనుల పూర్తి వివరాలు దీనిలో ఉంటాయి. సామాన్యుడు సైతం సులభంగా పనులు, నిధులు, నాణ్యత తెలుసుకునేలా వీటిని ఏర్పాటు చేస్తున్నాం. పూర్తి పారదర్శకతతో పనులు జరగాలన్నదే ప్రధాన లక్ష్యం. ప్రజలంతా ఈ పనుల్లో భాగస్వామ్యం కావాలి.

**గత ప్రభుత్వ హయాంలో పంచాయతీరాజ్ మంత్రి ఎవరో తెలీదు**

ప్రతిసారీ గత ప్రభుత్వాన్ని విమర్శించాలని అనుకోను కానీ... గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసం మాత్రం కళ్ల ముందు కదలాడుతూనే ఉంటుంది. గత ప్రభుత్వంలో జరిగిన విధానం ఎలా ఉంది.. ఇప్పుడు జరుగుతున్న కూటమి ప్రభుత్వ విధానాలను ఎంత పారదర్శకతతో ఉన్నాయో ప్రజలకు చెప్పాలని భావిస్తాను. గత ప్రభుత్వంలో ప్రజలకు కనీసం పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎవరో కూడా తెలీని దౌర్భాగ్యం ఉండేది. అధికారులు, సిబ్బంది అనేది అసలు తెలీదు. ఇక గత ప్రభుత్వం అయిదేళ్ల కాలంలో గ్రామ సభలు నిర్వహించిన దాఖలాలు లేవు. ప్రజలు పనులు చేసేందుకు తీర్మానం కాదు కదా... పనులు చేయాలని, సమస్యలు పరిష్కరించాలని అర్జీ ఇచ్చినా పరిష్కరించిన దాఖలాలు లేవు. అసలు పంచాయతీరాజ్ నిధులు ఏమయ్యాయో కూడా తెలీదు. నేను ఈ శాఖ బాధ్యతలు తీసుకున్న తర్వాత అనేకసార్లు నిధుల మీద సమీక్షించినా గత ప్రభుత్వంలో నిధులు ఎలా, ఎటు వెళ్లాయనేది ఓ బ్రహ్మ పదార్థంలా కనిపించింది. కూటమి ప్రభుత్వంలో ప్రతి పని ప్రజలకు తెలియాలి. ప్రజలకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయంతో గ్రామసభలను రికార్డు స్థాయిలో నిర్వహించాం. గ్రామాల్లో ప్రాధాన్యతలను బట్టి ఏం పనులు చేయాలో రాజకీయాలకు అతీతంగా ప్రజలు చేసిన తీర్మానాలతోనే ఇప్పుడు పనులు మొదలుపెడుతున్నాం.

**ప్రజల బాగు కోసం బలమైన నాయకత్వం కావాలన్నదే ఆకాంక్ష**

ప్రజలందరి బాగు కోసం బలమైన నాయకత్వం, అనుభవపూర్వక నాయకత్వం కావాలన్నదే నా ఆకాంక్ష. 2014 నుంచి నేను చెబుతున్నది ఇదే. ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన అనుభవం రాష్ట్రానికి వరం అవుతుంది. అది రాష్ట్ర శ్రేయస్సుకు ఉపయోగపడుతుంది. ఇప్పుడు జరుగుతున్న పనులను చూస్తే గతంలో కూటమి కోసం నేను తీసుకున్న నిర్ణయం సరైందే అనిపిస్తుంది. కేంద్రం సహకరించడం రాష్ట్రానికి అదనపు బలం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిశానిర్దేశం, కేంద్ర సహకారంతో ముందడుగు వేస్తున్నాం. పాలనలో చంద్రబాబు పనితనం నాకు స్ఫూర్తి. ఆయన క్యాబినెట్ సమావేశాల్లో లేవనెత్తే అంశాలు సీనియర్ బ్యూరోక్రాట్ లు కూడా సమాధానం చెప్పలేనంత లోతుగా ఉంటాయి. పాలనలో ఆయన చూపించే చొరవ అద్భుతం. నిరంతరం ప్రజల గురించి ఆలోచించే తీరు, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయనకున్న విజన్ కచ్చితంగా రాష్ట్రానికి మేలు చేస్తుందని భావిస్తున్నాను.

**నిజాయతీగా పనిచేసే అధికారులకు ప్రోత్సాహం**

ప్రజలు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారు. దీన్ని అంతే బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. కాకినాడలో ఓ అటవీ శాఖ అధికారి నా పేరు ఉపయోగించి చేస్తున్న కొన్ని పనులు నా దృష్టికి ప్రజలే తీసుకొచ్చారు. వెంటనే నేను స్పందించాను. అసలు జరిగిన విషయాన్ని విచారించాలని అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించాను. వచ్చిన ఆరోపణలు రుజువైతే సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడేది లేదు. మేమెంత నిజాయతీగా, నిబద్ధతతో ప్రజల కోసం పనిచేస్తున్నామో అధికారులు కూడా అలాగే పని చేయాలి. ప్రజల ఆకాంక్షలు, వారి అవసరాలు తీర్చడానికి అధికారం పనిచేయాలి. అధికారుల విషయంలో చిత్తశుద్ధితో ముందుకు వెళ్తాం. పని చేసిన వారికి తగిన ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు ఏమైనా తేడా వస్తే అంతే కఠినంగా వ్యవహరిస్తాం.

**సమన్వయంతో ముందుకు వెళ్లాలి**

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో జరిగే పనులను ఇతర శాఖలు సమన్వయం చేసుకొని ముందుకు వెళ్లాలి. దాదాపు 10 శాఖలను జాగ్రత్తగా సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తేనే పనులన్నీ సకాలంలో పూర్తి అవుతాయి. ఉపాధి హామీ పథకం అనేది చాలా గొప్ప కార్యక్రమం. దానిని సరిగా వినియోగించుకుంటే గ్రామాల్లో చాలా పనులు చేసుకోవచ్చు. కేంద్రం దీనికి వెచ్చిస్తున్న నిధులను, పనిదినాలను గ్రామీణుల జీవనస్థితిగతులు మార్చడానికి ఉపయోగించుకోవచ్చు. పెనమలూరు నియోజకవర్గం, కంకిపాడులో జరుగుతున్న ఈ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కంకిపాడు %–% రొయ్యూరు వయా గోడవరం రోడ్డును నవీకరణ చేయాలని కోరారు. వెంటనే దానిపై తగు చర్యలు తీసుకొని రోడ్డు వేసేలా ముందుకు వెళ్తాం. అలాగే కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఎదురుమొండి %–% గొల్లమంద పరిధిలోని లంక గ్రామాల్లో అనుసంధాన రహదారులు కావాలని ప్రతిపాదించారు. వీటిని కూడా పూర్తి చేసేలా ఆదేశాలు ఇస్తున్నాను. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నందివాడ, గుడివాడ, గుడ్లవల్లేరు మండలాల్లోని 43 గ్రామాల్లో తాగునీటి సమస్య ఉందని, అక్కడ నీటిని ఓ బాటిల్ లో పట్టి మరీ సమస్య చెప్పారు. దీనిపై గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా శాఖ అధికారులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అక్కడి సమస్యను తీర్చాలని ఆదేశిస్తున్నాను. దీనిపై వెంటనే చర్యలు తీసుకుంటాం. ఈ సందర్భంగా నేను ఒకటే చెప్పదల్చుకున్నాను. గత ప్రభుత్వంలో 151 మంది ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపిస్తే ప్రజా సమస్యల కోసం ఇలా చెప్పిన దాఖలాలు లేవు. ఎప్పుడూ బూతులు, తిట్లు తప్ప గత ప్రభుత్వ ఎమ్మెల్యేలు చేసింది శూన్యం. కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు బాధ్యతగా నడుచుకోవడం ముచ్చటగా ఉంది. ఎంతోకాలంగా పెండింగ్ లో మచిలీపట్నం – రేపల్లె రైల్వే లైను విషయాన్ని గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్తాను.

**సుందర గ్రామాలు సాకారం కావాలి**

చిత్తశుద్ధి, పారదర్శకత, అభివృద్ధి కాంక్షతో పనులన్నీ చేస్తున్నాం. పనులతో గ్రామాలు సుందరం కావాలి. పల్లెల్లో మెరిసిపోవాలి. రోడ్లు, గోకులాలు, పాఠశాలలకు ప్రహరీలు, ఉద్యానవనాలు, ట్రెంచ్ లు, రూఫ్ టాప్ లు, పారిశుద్ధ్య పనులు ఇలా ప్రాధాన్యం ఉన్న పనులన్నీ తీసుకున్నాం. 2024 %–% 25 ఆర్థిక సంవత్సరంలో 3 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 500 కిలోమీటర్ల బీటీ రోడ్లు, 120 పాఠశాలలకు ప్రహరీలు, ప్రభుత్వ కార్యాలయ భవనాలకు రూఫ్ టాప్స్, సామాజిక భవనాలు రావాలని భావిస్తున్నాం.

అలాగే ఆర్థిక సంవత్సరంలో 25.50 కోట్ల పని దినాలు, 8 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని లక్ష్యంగా పెట్టుకున్నాం.



ఊరి అభివృద్ధి కోసం జరుగుతున్న పల్లె పండుగలో గ్రామస్థులంతా ఉమ్మడిగా పాలు పంచుకోవాలి. దీనిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గ్రామం కోసం కదలిరండి. దేశంలో ఇప్పటి వరకు ఎక్కడా లేనంత అభివృద్ధిని గ్రామాల్లోకి తీసుకొస్తున్న ఈ శుభతరుణంలో ప్రజలందరి భాగస్వామ్యం అవసరం. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులంతా ఈ కార్యక్రమాన్ని వారం రోజుల పాటు ముందుండి నడిపించాలి" అని అన్నారు.

ఈ సభలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ తదితరులు పాల్గొన్నారు.

**సర్పంచులు రోడ్లపాలయ్యారు : మంత్రి కొల్లు రవీంద్ర**

ఎక్సైజ్, గనులు.శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ "గత ప్రభుత్వ హయంలో రోడ్లు వేసిన వారు రోడ్లు పాలయ్యారు. సకాలంలో బిల్లులు చెల్లించపోవడంతో సర్పంచులు ఆస్తులు అమ్ముకునే పరిస్థితిని తీసుకొచ్చారు. కేంద్రం విడుదల చేసిన రూ.12 వేల కోట్ల నిధులు కూడా సక్రమంగా ఖర్చు చేయలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే రూ.4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం. 3 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, 500 కిలోమీటర్ల తారు రోడ్లు, 10వేల వాననీటి సంరక్షణ కందకాలు నిర్మిస్తున్నాం అంటే దానికి కారణం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారే. గత ప్రభుత్వం పంచాయతీ కార్యాలయాలకు పార్టీ కలర్స్ వేసుకున్నారు తప్ప గ్రామాల్లో చేసిన పనులు అయితే ఏమీ లేవు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా మారుతోంది. గత ప్రభుత్వ హయాంలో కృష్ణా జిల్లా నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలుగా పదవులు వెలగబెట్టిన నాయకులు జిల్లాకు చేసింది ఏమీ లేకపోయినా... జిల్లా పరువు మాత్రం తీశార'ని అన్నారు.

**మహాత్ముడి మాటల స్ఫూర్తితోనే పల్లె పండుగ : బాలశౌరి**

మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ... "గ్రామాలు సామాజికంగా, ఆర్థికంగా పరిపుష్టి చెందితేనే అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందుతాయి అని మహాత్మాగాంధీ మాటలను స్ఫూర్తిగా తీసుకొని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఒకే రోజు 13,326 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి రికార్డు సృష్టించాం. పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం తెలియాలంటే ఆయన తీసుకున్న శాఖలను చూస్తే సరిపోతుంది. గత ప్రభుత్వంలో దాదాపు 3వేల మంది కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే ఆ కుటుంబాలు రోడ్డున పడకూడదని భావించి ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున అందించారు. వరదల వల్ల 400 పంచాయతీలకు నష్టం జరిగితే ... పంచాయతీకి రూ. లక్ష చొప్పున రూ. 4 కోట్లు అందించి దాతృత్వం అంటే ఏంటో చెప్పిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్. గత ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన జలజీవన్ మిషన్ నిధులు సక్రమంగా వినియోగించుకోలేకపోయింది. ఆ నిధులను సద్వినియోగం చేసుకొని మచిలీపట్నం, పెడన నియోజకవర్గాల్లో ప్రజల దాహార్తి తీరుస్తాం. ఈ ప్రాంత వాసుల చిరకాల వాంఛ మచిలీపట్నం– రేపల్లె రైల్వే లైన్. ఆ ప్రాజెక్ట్ అతి త్వరలోనే సాకారం చేస్తాం" అని అన్నారు.

**గ్రామాలను స్వర్గసీమలుగా మారుస్తాం : బోడే ప్రసాద్**

పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ మాట్లాడుతూ... "రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు రూ.4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయి. సంక్రాంతి కల్లా పనులు పూర్తి చేసి గ్రామాలను స్వర్గసీమలుగా మారుస్తాం. పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలకు మంత్రి గా ఉన్నారు. ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో దాదాపు 90 గ్రామాల్లో మౌలిక సదుపాయలు పూర్తి చేస్తామ"ని అన్నారు.

# దసరా ఉత్సవాల ముగింపు సందర్భంగా చండీ హోమం, పూర్ణాహుతి





**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ప్రతిష్టాత్మకంగా జరిగిన దసరా శరన్నవ రాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకుని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రతి సంవత్సరం సాంప్రదాయ పద్ధతులను పురస్కరించుకుని పూర్ణాహుతి, అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వన్ టౌన్ పోలీసులు ఆధ్వర్యంలో దసరా ఉత్సవా లను పది రోజులు పాటు భక్తి శ్రద్ధలతో నిర్వహించి సోమవారం చండీ హోమం నిర్వ హించారు. అనంతరం దసరా ముగింపు కార్యక్రమానికి ఎన్.టి.ఆర్. జిల్లా నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ముఖ్య అతిధిగా విచ్చేసి, వేద పండితులు నిర్వహించిన హోమంనందు పూర్ణాహుతిని సమర్పించి, దసరా మహోత్సవాలకు ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ స్వయంగా అన్న ప్రసాదాలను వడ్డించి కార్యక్రమాన్ని ప్రారంభించారు, అనంతరం ఆలయ కమాండ్ కంట్రోల్ వద్దకు వెళ్లి సి.సి కెమెరా ద్వారా భక్తుల రద్దీని పరయ్యవేక్షించి అధికారులుకు,సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందించడం జరగినది. నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ.. ఈ ఏడాది 6000 మంది వరకూ పోలీసు సిబ్బం ది విధుల్లో పాల్గొన్నారు. దాదాపు 15 లక్షల వరకూ భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అన్ని డిపార్ట్మెంట్‌ల సమన్వయంతో ఈ దసరా ఉత్స వాలు ఘనంగా జరిగాయి. భక్తులకు ఇబ్బంది కలగకుండా పోలీసులు పోలీస్ సిబ్బంది గతం లోకంటే బాగా పనిచేసారు. నవరాత్రులకు సహకరించిన అందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి. గౌతమి షాలి, దేవస్థాన ఈ ఓ కె. ఎస్. రామారావు, ఏ.డి.సి.పి.లు ఏ.సి.పి.లు, వన్ టౌన్ ఇన స్పెక్టర్ గురుప్రకాష్, నగరంలో విధులు నిర్వహి స్తున్న ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారత్‌లో డైపోల్ కార్యకలాపాల విస్తరణ

### విజయవాడలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు

### హైదరాబాద్, బెంగళూరులో ఇన్నోవేషన్ ల్యాబ్స్



**విజయవాడ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** అస్ట్రేలియాలో 12 ఏళ్లుగా ఐటీ, కమ్యూనికేషన్స్, బ్రాడ్ కాస్టింగ్ రంగంలో సేవలందిస్తున్న డైపోల్ గ్రూపు భారత్‌లో తన కార్యకలాపాలను విస్తరించింది. విజయవాడలో నూతనంగా ఏర్పాటుచేసిన సంస్థ ప్రధాన కార్యాలయాన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ యువతకు, ముఖ్యంగా విజయవాడలో ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు డైపోల్ సామర్థ్యాన్ని నొక్కి చెప్పారు. రాష్ట్రంలోని స్థానిక ప్రతిభ, నైపుణ్యం కలిగిన ఇంజనీరింగ్ విద్యార్థులను రిక్రూట్ చేయడంపై దృష్టి పెట్టాలని ఆయన కంపెనీకి సూచించారు. అనంతరం సంస్థ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ రవి నెక్కలపూడి రాబోయే 3-5 సంవత్సరాలలో, డిపోల్ గ్రూప్ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దాదాపు 500ల మందికి పైగా అత్యంత నైపుణ్యం కలిగిన ఐటీ నిపుణులకు ఉపాధి, స్థానిక ఉద్యోగ కల్పన కల్పిస్తామన్నారు. నైపుణ్యాభి వృద్ధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. సంస్థ ద్వారా నెట్‌వర్క్ సొల్యూషన్స్, సేవలు, డిజిటల్ ఇంజనీరింగ్ (కృత్రిమ మేధ ఏఐ సామర్థ్యాలు), అప్లికేషన్ ఇంటిగ్రేషన్, సైబర్ సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, ఆటోమేషన్, అనలిటిక్స్ (డేటా) తదితర విభాగాలలో తమ సంస్థ సేవలందిస్తుం దన్నారు. అనంతరం మేనేజింగ్ డైరెక్టర్ సాగర్ చాప్కే మాట్లాడుతూ మా టర్నోవర్‌లో సంవత్సరానికి సుమారు 25% పెరుగుదలను అంచనా వేస్తున్నామన్నారు. రాష్ట్రంలో వ్యూహాత్మక దృష్టితో ఐటీ విభాగంలో ముందు వరుసలో నిలవాలని నిర్ణయంతో ఉన్నామన్నారు. 2012 నుంచి డైపోల్ అస్ట్రేలియా కేంద్రంగా సేవలందిస్తుందని, వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందన్నారు.

# ఘనంగా ప్రమాణాల దినోత్సవ వేడుకలు




**విజయవాడ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్:** వినియోగదారులకు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలు గల వస్తువులను అందుబాటులోకి తీసుకురావడమే భారతీయ ప్రమాణాల బ్యూరో ఉద్దేశం అని భారతీయ ప్రమాణాల విజయ వాడ, హెడ్ సీనియర్ డైరెక్టర్ అండ్ సైంటిస్ట్ ఎంఏజే వినోద్ తెలిపారు. ప్ర పంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని హయత్ హోటల్లో నిర్వ హించిన ప్రపంచ ప్రమాణాల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రతి వస్తువు కొనుగోలులో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం నాణ్య త ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అన్న విషయం వినియో గదారులు సరిచూసుకోవాల్సిన అవసరం ఉందని, అందుకోసం ప్రతి వినియో గదారుడు బిస్ కేర్ యాప్ ని విధిగా డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. నాణ్యతలో లోపాలు కనిపిస్తే ఆయా వస్తువులపై ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు చేసిన వినియోగదారులకు తగు నష్టపరిహారం పొందడమే కాకుండా నాణ్య తలేని వస్తువులు విక్రయాలను నిరోధించవచ్చునని పేర్కొన్నారు. వినియోగదారుల భద్రత కోసం, నాణ్యమైన, మెరుగైన జీవన ప్రమాణాల కోసం తాము నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. బి ఐ ఎస్ రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ డి. వివేక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రతి పౌరుడు తాను కకొనుగోలు చేసిన వస్తువు నాణ్యత ప్రమాణాలు తెలుసుకునేందుకు బి ఐ ఎస్ యొక్క కేర్ యాప్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. అదే విధంగా అక్టోబర్ 20వ తారీకు బందర్ రోడ్ లోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్వాలిటీ వాక్ అనే నినాదంతో ఉదయం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు, ప్రజలందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉత్తమ నాణ్యత ప్రామాణాలు పాటించిన తయారీదారులు అనేకమందిని సన్మానించి బహు మతులు ప్రధానం చేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శర్మ సిలిండరీస్ అండ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ జీవీఎస్ శర్మ, ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టర్, సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రికల్ లైసెన్సింగ్ బోర్డ్, డైరెక్టరేట్ ఆఫ్ ఎలక్ట్రికల్ సేఫ్టీ వై ప్రసాద్, ప్రొఫెసర్ అండ్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ పివిపి సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, విజయవాడ డాక్టర్ జగదీష్ వెంగళ, బిఐఎస్ డిప్యూటీ డైరెక్టర్ విజయవాడ వివేకవర్ధన్ రెడ్డి, ఇతర అధికారులు సాయి కౌశిక్, డి అఖిల్, ఎస్వీఎస్ భవన్ నారాయణ, ఎస్ పద్మలత, కృష్ణ వీర్, పలువురు పారిశ్రామిక వేత్తలు, ఇతర వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రైమ్ డీసీపీగా కె.తిరుమలేశ్వర రెడ్డి బాధ్యతలు



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల నేపధ్యంలో డా. కె.తిరుమలేశ్వర రెడ్డిని ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమిషనరేట్‌కు క్రైమ్ డి.సి.పి.గా బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం పోలీస్ కమీష నర్ కార్యాలయంలోని వారి కార్యాల యంలో బాధ్యతలు స్వీకరించిన అనం తరం నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబుని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు.

## అక్రమ ఇసుక రవాణాపై ఎస్సై అర్జున్ పోలీస్ పంజా



**పెనుగంచిప్రోలు, అక్టోబర్ 14, మేజర్ న్యూస్ :** మండలంలోని అనిగండ్ల పాడు, వెంకటాపురం గ్రా మాల్లో తెల్లవారుజామున అక్రమ ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు ను స్థానిక ఎస్ఐ అర్జున్ సిబ్బందితో కలిసి స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్లను, డ్రైవర్లను అదుపులో తీసుకొని స్టేషనుకు తరలించారు. వారిపై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ అర్జున్ మాట్లాడుతూ అక్రమంగా ఎవరైనా ఇలా ఇసుకను తరలిస్తే సహించేది లేదన్నారు. అక్రమ ఇసుక తరలింపులో అక్రమార్కులకు ఎవరైనా నాయకులు జోక్యం చేసుకుంటే వారి మీద కూడా క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఖజానాకి అడ్డుపడి అడ్డదారుల్లో ఇలా అక్రమ ఇసుక దోచుకుంటే ఉపేక్షించేదే లేదన్నారు. అక్రమంగా ఇసుక రవా ణా చేస్తే వారిపై పోలీస్ పంజా ఎలా ఉంటుందో వారికి రుచి చూపించడం జరుగుతుందన్నారు. చట్టపరంగా క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. ప్రభుత్వ ఆస్తికి విఘాదం కలిగిస్తే ఊరుకునేది లేదన్నారు. ఇ సుక అక్రమ రవాణా చేస్తే వారిపై వోల్టా కేసు పెట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొట్టేల్ చిత్రాన్ని ఆదరించండి




**విజయవాడ, అక్టోబర్ 14, మేజర్ న్యూస్:** పొట్టేల్ చిత్రాన్ని ఆదరించి విజ యవంతం చేయాలని చిత్ర హీరోయిన్ అనన్య నాగళ్ళ కోరారు. తెలంగాణ నేపథ్యంలో సాగే ఈ చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుందని ఆమె అన్నారు. ఈనెల 25న విడుదల కానున్న పొట్టేల్ చిత్రం ప్రమోషన్ లో భాగంగా చిత్ర యూనిట్ సోమవారం నగరంలో సందడి చేసింది. ఈ సందర్భంగా బందరు రోడ్డులోని సోల్ ఆఫ్ సౌత్ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హీరోయిన్ అనన్య నాగళ్ళ మాట్లాడుతూ ఇప్పటివరకు తాను చేసిన చిత్రాల కంటే భిన్నంగా ఈ చిత్రం ఉంటుందని చెప్పారు. పొట్టేల్ చిత్రానికి సంబంధించి ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. పాటలు కూడా ప్రేక్షకులకును ఆకట్టుకునే విధంగా ఉన్నాయన్నారు. ఈ చిత్రంలో సీనియర్ నటుడు అజయ్ పాత్ర ప్రేక్షకులను కట్టిపడేసే విధంగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం హీరో యువన్ కృష్ణ మాట్లాడుతూ దర్శకుడు సాహిత్ మొతుకూరి చెప్పిన కథ నచ్చి వెంటనే పొట్టేలు చిత్రంలో హీరోగా నటించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నటుడు నోయల్, చిత్ర సహ నిర్మాత నిశాంక్ రెడ్డి పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999